

కరాటే మార్షల్ ఆర్ట్స్ తో దేహదారుఢ్యం పెంపు

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల దేహదారుఢ్యంతోపాటు మానసికంగా ఎదగవచ్చని జీకే మాస్టర్ షోటోకాన్ ఎగ్జామినర్ ఇలియాజ్ బిన్ సిద్దిఖీ అన్నారు. జీకే కరాటే షోటోకాన్ సీనియర్ మాస్టర్ సయ్యద్ అశ్వాక్ ఆధ్వర్యంలో ఆదివారం జిల్లా కేంద్రంలోని మయూరీ పార్క్ లో విద్యార్థులకు కరాటే బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇలియాజ్ బిన్ సిద్దిఖీ మాట్లాడుతూ ప్రస్తుతం కరాటే మార్షల్ ఆర్ట్స్ కు ఎంతో ప్రాధాన్యత ఏర్పడిందన్నారు. కరాటే మార్షల్ ఆర్ట్స్ లో రాణించేవారు చదువులో కూడా ముందుంటారని అన్నారు. గ్రేడింగ్ పరీక్షలో 30 మంది విద్యార్థులు ప్రతిభచాటి బెల్టులు అందుకున్నారు. నేడు కూడా విద్యార్థులకు బెల్టు గ్రేడింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మాస్టర్ తెలిపారు. కార్యక్రమంలో జడ్చర్ల బీఆర్ఎస్ కౌన్సిలర్ శశికిరణ్, నాయకుడు చంద్రకాంత్, జిల్లా స్పోర్ట్స్ కరాటేడూ అసోసియేషన్ ఉపాధ్యక్షులు అశ్వాక్, మాస్టర్లు పాల్గొన్నారు.



కల్తీకల్లు..ఆరోగ్యానికి చిల్లు

- ప్రాణాలతో చెలగాట మాడుతున్న మాఫియా
- చోద్యం చూస్తున్న అధికారలు
- గాలిలో కలుస్తున్న ప్రాణాలు
- మహబూబ్‌నగర్ పట్టణంలో కల్తికల్లు తాగి 10 మందికి అస్వస్థత పడిన వైనం
- రోడ్డున పడుతున్న బాధిత కుటుంబాలు
- కల్తీ కల్లును అరికట్టాలి



నవతెలంగాణ-మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

మహబూబ్‌నగర్ పట్టణంలోని మోతినగర్ సమీపంలో ఉండే దొడ్లోనిపల్లిలో ఓ కల్లు దుఖానం ఉంది. ఇక్కడ నిత్యం కల్తీ కల్లు తాగి అనేక మంది అస్వస్థతకు గురౌతుంటారు. అయినా అధికారులు అక్రమార్కుల చెప్పుచేతలో ఉండటం

ఈ ప్రాంతంలో ఈత,తాటి వనాలు లేవని తెలుసు... ఇక్కడ అమ్మేది మొత్తం కల్తీ కల్లేనని.. ఇది ప్రాణాలను హరిస్తుందని మాత్రం తెలియదు.అధికారులు మొదలుకొని వ్యాపారులకు కల్తీ కల్లని తెలిసినా... ఎవ్వరూ పట్టించుకోరు.ప్రాణాంతకమైన రసయానాలు కలిపి తయారు చేసిన కల్లును తాగడం వలన అనేక మంది చనిపోతున్నారు. అధికార పార్టీల అండతో అధికారుల నీడలో అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. మహబూబ్‌నగర్ పట్టణం మోతినగర్ కాలని సమీపంలోని దొడ్లోనిపల్లి దుకాణంలో కల్లు తాగడం వల్ల 10 మందికి పైగా అస్వస్థతకు గురయ్యారు. ఇటువంటి ఘటనలు రోజూ జరుగుతున్నా...అధికారులు పట్టించు కోవడం లేదనే విమర్శలు వస్తున్నాయి. కల్తీ కల్లును అరికట్టకపోతే దుఖా నాలు ధ్వంసం చేస్తామని మహిళలు హెచ్చరిస్తున్నారు.

విషం నింపుతున్న వ్యాపారులు

కల్తీ మత్తు వల్ల అనేక మంది అనారోగ్యాల బారిన పడుతున్నారు. కొందరయితే మానసికంగా పిచ్చోళ్లుగా మారిపోతున్నారు.కల్తీ కల్లును అరికట్టడంలో అధికారులు పూర్తిగా విఫలం అవుతున్నారని పలువురు ఆరోపించారు. మామూళ్ల మత్తులో జోగుతున్నారు. డైజోఫాం, క్లోరోహైడ్రేడ్,కారణంగా నడీవ్యవస్థ దెబ్బ తింటుంది. ఆలోచన శక్తి మతిమరుపు వస్తోంది. కాలేయంపై ప్రభావం చూపుతోంది. విచక్షన కోల్పోతారు. సాధారణ కల్లులోనూ.. శుభ్రత ఉండటం లేదు. చెట్లలోని కొన్ని పురుగుల వల్ల బాక్టీరియా చేరి శరీర ఆరోగ్యం దెబ్బతినేలా చేస్తోంది. 10 లీటర్ల స్వచ్ఛమైన కల్లుకు 150 లీటర్ల నీళ్లు కలుపుతారు. కొన్ని దుఖానాలలలో అయితే 5 శాతం మాత్రమే స్వచ్ఛమైన కల్లు ఉంటుంది. మిగితాది 95 శాతం కల్తీ కల్లును విక్రయి స్తున్నారు. తీపి కోసం చెక్రీన్, నురుగ కోసం అమ్మోనియం వంటి రసయానాలు కలుపుతారు. ప్రభుత్వం నిషేదించిన రసాయానాలు వాడి కల్లు ప్రియులు ప్రాణాలతో చెలగాట మాడుతున్నారు.







చేత వారి కల్తీ కల్లుకు అడ్డు అదుపు లేకుండా పోయింది. శుక్రవారం అదే దుఖాణంలో కల్లు తాగిన 11 మంది అస్వస్థతకు గురయ్యారు. ఇందులో మోతినగర్‌కు చెందిన మహిళ ఇంద్రజ కల్లు తాగింది. కల్లు వికటించి ఆమే పూర్తిగా కోమాలోకి చేరింది. భర్త సురేష్ వెంటనే ఆస్పత్రికి చేర్పించారు. ఇప్పుడు ఆమే అపస్మారక స్థితిలో ఉంది. వైద్యం అందించినా..బతికే స్థితి లేదు. వారం రోజుల క్రితం నాగర్‌కర్నూల్ జిల్లా పరిధిలోనూ..ఇదే పరిస్థితి నెలకొన్నది. పలువురిని ఆస్పత్రిలో చేర్పించి చికిత్స అందించారు.నిత్యం ఇటువంటి ఘటనలు జిల్లాలో అనేకం జరుగుతున్నా... అధికారుల్లో ఎటువంటి చలనం రావడం లేదు.

కల్తీ కల్లు నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతోంది.



కల్తీకల్లు అనేది మనిషి మీద తీవ్ర ప్రభావం చూపుతున్నది. ముఖ్యంగా నాడీవ్యవస్థ దారుణంగా ఉన్నాది.కల్తీ కల్లు వల్ల మానసిక స్థితి చెడి పోతుంది. కండరాలు బలహీనంగా మారుతాయి. మతిస్థిమితం కోల్పోతారు. ముఖ్యంగా పిచ్చి చేష్టలు చేస్తారు. రసయానిక పదార్థాలు వాడటం వల్ల శరీరం పూర్తిగా నిసత్తువగా మారుతోంది. చివరికి వైద్యం చేయడానికి సైతం శరీరం సహకరించదు. అందుకే కల్తీ కల్లును తాగడం మానేయాలి.

దాక్టర్ బోనాసి ఆలోచన

రోడ్డు వేశారు.. వంతెన మరిచారు

- డబుల్ బీటీ రోడ్డు వేశారు.
- కల్వర్టు వంతెన మరిచారు
- కాంట్రాక్టర్ నిర్లక్ష్యం వల్ల ఆగిన ముద్దాయి చెరువువంతెన

నవతెలంగాణ -బాలానగర్

జిల్లా జడ్చర్ల నియోజకవర్గం జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చెరువుతో బాలానగర్ జాతీయ రహదారి నుండి 11 కిలోమీటర్లు దూరం 11 కోట్ల 50 లక్షల రూపాయల వ్యయంతో రోడ్డు వేశారు. జడ్చర్ల అమ్మ కన్స్ట్రక్షన్ కాంట్రాక్టర్ వంతెన బాలానగర్ ట్రైబల్ స్కూల్ వద్ద పైప్ లైన్ ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు పలు ఇబ్బందులకు గురౌవుతున్నారు. పాత కలవాట్లను తొలగించకుండా దానిపైనే బీటీ రోడ్డు వేసి ఫస్ట్ లేయర్ చేతులెత్తేశాడు. ఇప్పుడే పలుచోట్ల బీటీ రోడ్డు గుంతల మయం అవుతుంది చేయకపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. జాతీయ రహదారి నుండి వీరన్న పల్లి తండా వరకు 11 కిలోమీటర్ల వరకు బీటీ రోడ్డు మంజూరై పనులు ప్రారంభించారు కానీ వంతెన కలవాట్లు వేయకపోవడంతో ప్రయాణికులు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

ఘనంగా ఎన్ఎస్‌యూఐ ఆవిర్భావ దినోత్సవం



నవతెలంగాణ-మహబూబ్ నగర్

జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం ఎన్ఎస్‌యూఐ 53వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ అవేజ్ అహ్మద్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ 1971లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ నేతృత్వంలో ఎన్ఎస్‌యూఐ ఏర్పడిందన్నారు. ఎన్ఎస్‌యూఐ నుంచే చాలా మంది నాయకులు జాతీయస్థాయికి ఎదగారన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపులో ఎన్ఎస్‌యూఐ ముందుండి పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు ఒబేదుల్లా కొత్వాల్, ప్రధాన కార్యదర్శులు వినోద్ కుమార్, సంజీవ్ ముదిరాజ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు చలువగలి వసంత, జిల్లా మైనార్టీ విభాగం అధ్యక్షులు జహీర్ అఖ్తర్, ఎన్ఎస్ యూఐ రాష్ట్ర కార్యదర్శి ముకుందం రమేశ్, నాయకులు బెక్కరి అనిత, సిరాజ్ ఖాద్రీ, అజ్మత్అలీ, పీర్ సాధిక్, రాములు యాదవ్, శ్రీనివాస్ గౌడ్,రాంరెడ్డి,రాఘవేంద్రరాజు, వెంకటయ్య,అజీజ్, ఫాహీం, ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షులు ఉమర్, ప్రధాన కార్యదర్శిలు నవీన్, సమీర్, ఫైజాన్, వెంకటయ్య, వేముల కృష్ణయ్య, కృష్ణయ్య, తాహెర్, రామ్ రెడ్డి, ఫాక్రు, శివగౌడ్, చంద్రమౌళి, నదీమ్, మణిరత్నం, ఇమ్రాన్, అలిమ్, ఆలీ, అంతయ్య, సలీం,యూసుఫ్, ఖాజా తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం),సీపీఐ పార్టీల ఉమ్మడి సమావేశానికి తరలిన జిల్లా నాయకులు



నవ తెలంగాణ -మహబూబ్ నగర్

సీపీఐ(ఎం),సీపీఐ పార్టీల ఉమ్మడి మీటింగ్ హైదరాబాదులో ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో ఆదివారం జరిగే మీటింగ్ కు బయలుదేరిన మహబూబ్ నగర్ నాయకులు వెళ్లారు. ఈ సందర్భంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ రాములు మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం గత తొమ్మిది సంవత్సరాల నుంచి ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ ప్రైవేటుపరం చేశారన్నారు. బిజెపి మతోన్మాద విధానాలను తిప్పికొట్టేందుకు ఈ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీల సమావేశాలు జరుగుతున్నాయన్నారు.కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలన్నీటిని ఒక్కొక్కటిగా ప్రైవేటు కార్పొరేటు శక్తులకు కట్టబెట్టేందుకు కుట్ర పండుతుందన్నారు. సిలిండర్, పెట్రోల్,డీజిల్, ధరలను నియంత్రించాలని కోరారు. నిత్యవసర ధరలు రోజురోజుకు సామాన్య ప్రజలు ఎత్తుకు ధరలు పెరిగిపోతున్నాయని మండి పడ్డారు ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు జి రాజ్‌కుమార్, జగన్,లక్ష్మయ్య,అనురాధ, లక్ష్మిదేవి, మాణిక్య రాజు,ఆది విష్ణు, జాంగిర్,ప్రశాంత్, మొగిలి, భరత్, తదితరులులి పాల్గొన్నారు.

'జీపీ భవన నిర్మాణానికి అడ్డుపడుతున్న బీఆర్ఎస్ '

నవతెలంగాణ - రాజాపూర్

నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ అడ్డుపడుతున్నారని సర్పంచ్ బాలమణి, ఉప సర్పంచ్ భీమ్లా నాయక్ అన్నారు. రాజాపూర్ మండలంలోని కల్లేపల్లి గ్రామంలో జేసీబీతో మట్టిని లెవాల్ చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ అడ్డుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణం కొరకు 600 గజాలు స్థలాన్ని ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని గవర్నమెంట్ ఆదేశాలు ఇచ్చారు. కానీ అక్కడ ఉన్న పాత గ్రామపంచాయతీ బిల్డింగ్ కేవలం 120 గజాలు మాత్రమే ఉంది. జేసీబీతో మట్టిని లేవాల్ చేస్తుంటే బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ అడ్డుకున్నారన్నారు.అంగన్వాడీ బిల్డింగ్ కొరత ఉన్నందున పాత గ్రామపంచాయతీ బిల్డింగ్ లో కొనసాగించడం మంచిదన్నారు. కొత్త గ్రామపంచాయతీని గ్రామ ప్రజల ఆదేశాల మేరకు వేరేచోట ప్రభుత్వ భూమిలో భవన నిర్మాణానికి ఏర్పాట్లు చేస్తున్న సర్పంచ్ బాలమణి, ఉప సర్పంచ్ భీమ్లా నాయక్, వార్డ్ నెంబర్లు వారికి అడ్డుగా వెళ్లిన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ గ్రామ అభివృద్ధి పనులకు అడ్డువస్తున్నారని వాపోయారు. ఇలా చేస్తే మన ఊరు అభివృద్ధి జరగడం చాలా కష్టమన్నారు. అతను పార్టీ అధ్యక్షుడిగా ఉండి ఏ ఒక్క పని కూడా చేయలేదన్నారు.

బీజేపీతోనే ..బడుగు బలహీన వర్గాల అభివృద్ధి

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పడితేనే తెలంగాణలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి జరుగుతుందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు ప్రముఖ న్యాయవాది ఎన్.పీ .వెంకటేష్ అన్నారు. ఆదివారం పాలమూరు రూరల్ మండలం పోతనపల్లి గ్రామంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పల్లె పల్లెకు ఓబీసీ మోర్చా....ఇంటింటికి బీజేపీ పథకాలు అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ఉపాధ్యక్షులు కృష్ణ వర్ధన్ రెడ్డి, జిల్లా కోశాధ్యక్షులు శేరి పాండురంగారెడ్డి ,సీనియర్ నాయకులు ఎన్.పీ .వెంకటేష్ పాల్గొని కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు, బీసీ సామాజిక వర్గానికి ఇస్తున్న సంక్షేమ పథకాలను తెలియపరిచారు. ఈ సందర్భంగా ఎంపీ వెంకటేష్ మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో దౌర్జన్యాలు, దోపిడీలు పెరిగిపోయాయన్నారు. నిజాం నిరంకుశత్వ పాలనను తలపిస్తున్నదన్నారు. 9 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు పేద ప్రజలు పేదలుగానే మిగిలారు. కానీ బీఆర్ఎస్ నాయకుల ఆస్తులు మాత్రం వేల కోట్లకు పెరిగాయన్నారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కోడూరు ఎంపీటీసీ రాజుగౌడ్,జిల్లా నాయకులు గడ్డం గోపాల్ ,కోస్గి సతీష్ కుమార్, మండల ఉపాధ్యక్షులు మల్లేష్,మండల ప్రధాన కార్యదర్శి దేశం మహేష్ గౌడ్, రవీందర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు భూషణ్ యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, మోర్చా మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి చంద్రశేఖర్, పాలమూరు పట్టణ అధ్యక్షులు నారాయణ యాదవ్, నాయకులు లక్ష్మణ్ ,నరేష్ గంగపురి, కుమార్ పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు మార్గం ఆచరణీయం : మంత్రి శ్రీనివాస్ గౌడ్





నవ తెలంగాణ మహబూబ్ నగర్

సాటిమనిషి కోసం ఏసుక్రీస్తు అనుసరించిన త్యాగనిరతి, శత్రువునైనా ప్రేమించాలన్న ఆదర్శాలు ప్రజలందరికీ అనుసరణీయమని రాష్ట్ర ఎక్సైజ్ పర్యాటక క్రీడలు యువజన సర్వీసులు సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం ఏసు ప్రభువు పునరుత్థానానికి సంకేతంగా ప్రపంచవ్యాప్తంగా ఈస్టర్ పండుగను జరుపుకుంటున్నారని తెలిపారు. జిల్లా కేంద్రంలోని బోయపల్లి రోడ్డులో ఉన్న కల్వరికొండ మీద జరిగిన ఈస్టర్ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ఏసుక్రీస్తు శిలువ మరణాన్ని పొంది మానవాళి పాపాల్ని క్షమించడానికే భూమిపై మళ్లీ అవ తరించారని పేర్కొన్నారు. లోక కళ్యాణం కోసం ప్రభువు ఏసు మళ్లీ వచ్చిన రోజే ఇవాళ్టి ఈస్టర్ పర్వదినమని అన్నారు. ప్రేమ, సహనం, శాంతిని పంచిన కరుణామయుడు క్రీస్తుఅని, ఆయన ప్రేమస్వరూపుడని పేర్కొన్నారు. సత్యం పట్ల విశ్వాసానికి ఉన్న శక్తిని తెలిపిన మహిమాన్వితమైన రోజున అందరి హృదయాల్లో శాంతి, ఆనందాలు నిండాలని కోరుకున్నారు. రూపాలు వేరైనా అంతిమంగా భగవంతుడు ఒక్కడేనని... ఒకరిపట్ల ఒకరు ప్రేమతో, దయాగుణంతో వ్యవహరించాలని ఈస్టర్ సందర్భంగా మంత్రి కోరుకున్నారు. సాటి మనుషుల పట్ల ప్రేమ, అభిమానంతో పాటు మంచి పనులు చేస్తూ ఇతరులకు సహాయ సహకారాలు అందిస్తూ ముందుకు సాగితే ఆ భగవంతుని ఆశీస్సులు మనపై ఉంటాయన్నారు. ఈ సందర్భంగా సమస్త క్రైస్తవులందరికీ ఆయన ఈస్టర్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మహబూబ్ నగర్ అద్భుతంగా సంపన్నంగా మారుతుందని స్థానికంగానే యువతకు చక్కని ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి అని ఆయన అన్నారు. మహబూబ్ నగర్ నియోజకవర్గంలో మైనార్టీలకు తమ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతను ఇస్తోందని మంత్రి శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. 6 గురుకుల పాఠశాలలు, 6 గురుకుల జూనియర్ కళాశాలలను సకల సౌకర్యాలతో ఏర్పాటు చేసి అత్యుత్తమ విద్యను అందిస్తున్నామన్నారు. బస్టాండ్ వద్ద ఉన్న చిన్న సమాధుల తోట అంత్యక్రియలకు అనువుగా లేక పోవడంతో గతంలో పలువురు ముఖ్య మంత్రులు, కేంద్ర, రాష్ట్ర మంత్రులను స్థానిక క్రైస్తవ సోదరులు కలిసి తమ సమస్యను తెలిపినా ప్రయోజనం లేకుండా పోయిందని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ సమస్యకు పరిష్కారం చూపిస్తూ స్థలం కేటాయింపు చేశామన్నారు. కల్వరి కొండ కొత్త నిర్మాణం ఫ్లోరింగ్ ఏర్పాటు తో పాటు గెస్ట్ రూమ్ నిర్మిస్తామని తెలిపారు. కల్వరి కొండపై మరిన్ని అభివృద్ధి పనులను చేపడతామన్నారు. నిర్మాణంలో ఉన్న క్రిస్టియన్ భవన్ పనులను త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు. క్రైస్తవ సోదరులకు సేవ చేసే అవకాశం లభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం కుల మతాలకు అతీతంగా పరిపాలన సాగిస్తోందని...రాష్ట్రం ఏర్పడిన తర్వాత క్రిస్మస్ పండుగకు రెండు రోజుల సెలవులు ప్రభుత్వం ఇచ్చిందన్నారు. గతంలో ఎంబీ చర్చిలో పండుగలప్పుడు క్రైస్తవ సోదరులు కనీసం మైక్ కూడా పెట్టకుండా ప్రార్థనలను అడ్డుకున్న రోజులు ఉన్నాయని... తాను ఎమ్మెల్యే అయిన తర్వాత ఆ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించినట్లు తెలిపారు. కులం మతం పేరిట గతంలో రాజకీయాలు నడిచేవని ఇప్పుడు ప్రజలందరికీ సేవ చేయడమే రాజకీయమని ఆయన పేర్కొన్నారు. రాజకీయాలు అంటేనే సేవ చేయడమని, మంత్రి అంటే ప్రజా సేవకుడని... తాను నిత్యం ప్రజల సేవకై పరితపిస్తానన్నారు. కార్యక్రమంలో ముడా చైర్మన్ గంజి వెంకన్న, కౌన్సిలర్లు జాజిమొగ్గ నర్సింహులు, మోతీలాల్, పాస్టర్ వరప్రసాద్, క్రైస్తవ ప్రముఖులు కో ఆప్షన్ సభ్యుడు ప్రభాకర్, డాక్టర్ శామ్యూల్, డేవిడ్, టైటస్ పాల్, బెంజమిన్, పెద్ద ఎత్తున క్రైస్తవులు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్ సండే

నవతెలంగాణ - జడ్చర్ల



క్రైస్తవులు ఈస్టర్ సండేను జడ్చర్ల యునైటెడ్ క్రిస్టియన్స్ ఆధ్వర్యంలో పట్టణంలోని కల్వరి కొండపై సూర్యోదయ ఆరాధన చేశారు. సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు, గీతాలాపన బైబిల్ వాక్యం చదివినారు. ముఖ్య ప్రసంగికులు రెవరెండ్ యేసుబాబు వాక్య సందేశాన్ని ప్రజలకు అందించారు. ఈస్టర్ సండే సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి క్రిస్టియన్ మైనార్టీలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవరెండ్ కె. విలయం బూత్, బేతని యం.బి.చర్చ్ అధ్యక్షులు జి.డి.బెంజమిన్, కార్యదర్శి ఎం.దేవదానం, కోశాధికారి కె. ఏ.తిమోతి, జైపాల్, రూబెన్, ఆశీర్వాదం, వై.జోసఫ్, మైకల్ మనోహర్, ఫీలమోను, లాజరస్, లూథర్,ఐజక్ ,తిమోతి, జాన్సన్, కె. జయరాజ్, నతానియల్, సుందర్ పాల్ , మూడా డైరెక్టర్ వై.జి.ప్రీతం, గడ్డం సాగర్, శ్యాంసుందర్, టైటస్, యూత్ అధ్యక్షులు జి.జె.సందీప్, బన్నీ రాజ్, సుస్మిత్, చెర్రీ గడ్డం,టైటస్, మోజస్, వై.జయరాజ్, సన్నీ, ప్రమోద్,అరుణ్, సాల్మన్, డేవిడ్, వినయ్, డ్యాని ,జయకృష్ణ, యాకోబు, శశిధర్, రాజు, ప్రసాద్, టోనీ పట్టణంలోని క్రైస్తవులు పాల్గొన్నారు.

తగ్గిన రోడ్డు ప్రమాదాలు

- బ్రాడ్ గేట్లు ఏర్పాట్లు
- జాతీయ హదారిపై తగ్గిన రోడ్డు ప్రమాదాలు

బాలానగర్ : హైదరాబాద్ నుండి ఎర్రవల్లి చౌరస్తా వరకు జాతీయ రహదారిపై ప్రతిరోజు ఎక్కడో ఒకచోట ప్రమాదం జరుగుతూ ఉండేది. ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతుండటంతో పోలీస్ శాఖ రద్దీ ఉన్నదాన మూలమల్ల బ్రాకెట్లను ఏర్పాటు చేశారు. నేడు ప్రమాదాలు తగ్గినట్లు బాలానగర్ ఎస్సై జయప్రద అన్నారు.ప్రైవేటు వ్యక్తులు తమ ప్రచారం కోసం వారే బ్రాడ్ గేట్లను ఏర్పాటు చేసి పోలీస్ శాఖ అప్పగించడంతో పోలీస్ శాఖ అవసరమన్నచోట ఏర్పాటు చేయడంతో నేడు ప్రమాదాలు తగ్గినట్లు ఆయన తెలిపారు. ఇటీవల మహబూబ్‌నగర్ వచ్చిన సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ నరసింహ బాలానగర్ నుండి భూతన్పూర్ వరకు అవసరం ఉన్న చోట తప్పనిసరిగా బ్రాకెట్లను ఏర్పాటు చేస్తే ప్రమాదాల తగ్గుతాయని సూచించారు. ప్రస్తుతం జాతీయ రహదారి పైన ప్రమాదాలు తగ్గినట్లు ఎస్సై తెలిపారు.



జడ్చర్లలో ఎవరికివారే హాత్ జోడయాత్రలు

- జడ్చర్లలో నెత్తిన చేతి పెట్టుకుంటున్న చేతి గుర్తు నాయకులు
- అరకొర కార్యకర్తలతో ఆధిపత్య పోరు
- ఎవరికివారుగా హాత్ జోడయాత్రలు
- రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ నిలబడి గెలిచేనా..!





జడ్చర్ల : పార్టీ టికెట్ నీకా నాకా అన్న పోటా పోటీలో తమ నెత్తి మీద తామే చేతులు పెట్టుకున్నట్టుగా మారింది జడ్చర్ల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి. ఒక నియోజకవర్గం ఇద్దరు నాయకులు తలో 10 మంది కార్యకర్తలు అన్న చందంగా కాంగ్రెస్ పార్టీ తయారైంది. వివరాల్లోకి వెళితే జడ్చర్ల నియోజకవర్గంలో గత పదివేలుగా టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా ఈసారి ఎలాగైనా సరే అధికార పార్టీని ఓడించి నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని పార్టీ అధిష్టానం పట్టుదలతో ఉండగా నియోజకవర్గంలో మాత్రం మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ వర్సెస్ నియోజకవర్గ ఇంచార్జి అనిరుద్ రెడ్డి అన్న చందంగా పోటాపోటీలుగా పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే బహిరంగంగా అనిరుద్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే తో వేదికలు పంచుకునేది లేదని పార్టీ కార్యక్రమాలలో పాల్గొనని ప్రకటించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జూడో యాత్రలో కూడా ఈ ఇద్దరు నాయకులు కలిసి పనిచేయలేకపోయారు. ఎన్నికలు సమీపిస్తున్నాడంతో రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు మారడంతో పాటు ఇప్పటికీ అధికార పార్టీ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో నాయకులతో ఆత్మీయ సమ్మేళనాలంటూ ముందుకు వెళుతుండగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాత్రం ఎవరికి వారుగా నియోజకవర్గంలో హాత్ జోడయాత్ర నిర్వహిస్తున్నారు. ఒకరోజు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ గ్రామాలలో పర్యటించగా మరొక రోజు అనిరుద్ రెడ్డి పర్యటిస్తూ అటు ప్రజలను ఇటు కార్యకర్తలను అయోమయానికి గురి చేస్తున్నారు. ఇటీవల రాహుల్ గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష పార్లమెంట్లో అనర్హత వేటుపడడంతో దేశమంతా కాంగ్రెస్ పార్టీ నిరసనలు వ్యక్తం చేస్తే జడ్చర్లలో మాత్రం ఒక వర్గం అధిష్టానం పిలుపుతో ప్రెస్ మీట్ నిర్వహించగా మరొక వర్గం తమ నాయకుడి ఆదేశంతో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ తగలబెట్టారు.వచ్చే ఎన్నికలలో గెలుపు మాట దేవుడు ఎరుగు కానీ కనీసం కాంగ్రెస్ పార్టీ డిపాజిట్ దక్కించుకుంటే బాగుండునని ఆ పార్టీ అభిమానులు ఓటర్లు చర్చించుకుంటున్నారు. ఇప్పటికైనా నాయకులు తమ పంతాలను విడిచి ఏకమై కార్యక్రమాలు నిర్వహించి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తారా లేదా పార్టీ బలహీనతకు పని చేస్తారనేది వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.



అంబలికేంద్రం ఏర్పాటు అభినందనీయం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వేసవిలో వివిధ పనుల నిమిత్తం వనపర్తికి వచ్చే ప్రజల సౌకర్యార్థం అంబలికేంద్రాలను ఏర్పాటు చేయడం అభినందనీయమని మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సతీమణి సింగిరెడ్డి వాసంతి అన్నారు. ఆదివారం వనపర్తి జెడ్పీ కార్యాలయం సమీపంలో అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇలాంటి సేవా కేంద్రాలు ప్రారంభించడం చాలా మంచిదని ఎంతోమంది దాహార్తిని తీర్చిన వారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, సర్పంచ్ నిర్మల, రాధాకృష్ణ, కరాటే రాజు, తదితరులు పాల్గొన్నారు.

నేడు స్వచ్ఛభారత్ మిషన్ 2పై శిక్షణ

నవతెలంగాణ -వీపనగండ్ల

మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం 10 గంటలకు స్వచ్ఛభారత్ మిషన్2 పై ప్రజా ప్రతినిధులకు, అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కథలప్ప ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు ఉపాధి అధికారులు వీవోఏలు హాజరుకావాలని పిలుపునిచ్చారు

పేదల పాలిట కల్పతరువు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి

- 5వేల మంది నిరుద్యోగులకు జాబు మేళా కార్యక్రమం
- 18 రకాల పోస్టులకు ఇంటర్వ్యూలు
- పేదల సేవ కోసమే వచ్చా పారిపోవడానికి కాదు
- ఐక్యత ఫౌండేషన్ కార్యాలయ ప్రారంభోత్సవంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కల్వకుర్తి



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి / కల్వకుర్తి టౌన్

పేదల పాలిట కల్పతరువుగా ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలో విస్తృత సేవలు నిర్వహిస్తున్నారు. నిరుద్యోగులు పేదలు అనారోగ్యాల బరిన వాడిన అభాగ్యులు చదువుకోలేని అభాగ్యులకు ఆర్థిక సాయం అందిస్తూ పెద్ద కొడుకుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. ప్రజాసేవ చేయడానికి వచ్చిన తప్ప పారిపోవడానికి కాదని ఈ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా గెలిస్తే మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతానని ఆయన దీమా వ్యక్తం చేశారు. కల్వకుర్తి నియోజకవర్గం లో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన సేవ కార్యక్రమాల కోసం కార్యాలయాన్ని ఆదివారం ప్రారంభించారు. ఐక్యత ఫౌండేషన్ కార్యాలయాన్ని కల్వకుర్తి పట్టణ సమీపాన అట్టహాసంగా ప్రారంభించారు. ముఖ్యంగా ప్రేమతో అభిమానంతో వచ్చిన కార్యకర్తలకు ఆయన ఆతిథ్యం అందించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో అనేక విష యాలను పాలుపంచుకున్నారు. ఒక పద్ధతి ప్రకారం ఐక్యత ఫౌండేషన్ సేవలు విస్తృత పరుస్తున్నమన్నారు. ఫౌండేషన్ కార్యాలయ ప్రారంభం సందర్భంగా ఆయన అందించిన సేవలను పొందిన వ్యక్తులు ఆనంద భాష్పాలతో దీవెనలు అందించారు. కర్తల పరిధిలో ఓ చెంచు మై లకు పక్కా ఇల్లు నిర్మించి ఇవ్వగా ఆమెతో పాటు ఆమె కూతురు సైతం సుబ్బిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సేవలు వల్లే మేము ఇంట్లో జీవనం సాగిస్తున్నామన్నారు. నెలకు ఒక పక్కా ప్రణాళికతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ఆయన దీమా వ్యక్తం చేశారు. డిసెంబర్లో ఆమనగల్ సమీపంలో కాటన్ మిల్ దగ్గర ఐక్యత ఫౌండేషన్ కార్యాలయాన్ని ప్రారంభించి అక్కడి నుండి నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు సేవలు అందిస్తున్నామన్నారు. జనవరిలో యువకులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి 4000 మంది క్రీడాకారులకు డ్రస్ మెటీరియల్ అందించడమే గాక ఆటలను దిగ్విజయం చేయించామన్నారు. ఇదే నెలలో ఎక్కడా లేని విధంగా ప్రతి ప్రభుత్వ దావకానాల దగ్గర ఐక్యత ఫౌండేషన్ ద్వారా అంబులెన్స్ నిర్వహణ చేస్తున్నామన్నారు. అనేకమంది నాయకులు ఈ పథకం పట్ల ప్రభుత్వ వైఫల్యం బయటపడుతుందని వైద్య సేవలు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అయినా స్వచ్ఛందంగా సేవ చేస్తున్నందున ప్రజలు సంపూర్ణంగా సహకరిస్తున్నారని ఆయన అన్నారు. ఫిబ్రవరిలో వెల్దండ మండల పరిధిలో ఐక్యత ఫౌండేషన్ కార్యాలయాన్ని ప్రారంభించుకుందాం అన్నారు. ఎవరు ఊహించని విధంగా కల్వకుర్తి పట్టణంలో ఐక్యత కార్యాలన్నీ ప్రారంభించి సేవలను మరింత ప్రజలకు చేరువ చేశామన్నారు. ఇక మే 6న భారీ ఉద్యోగమేల నిర్వహించబోతున్నట్లు ఆయన తెలిపారు. 50 కంపెనీల కు అవసరమైన 5000 మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించనున్నట్లు తెలిపారు. చదువుకున్న వారితోపాటు నిరక్షరాస్యులకు సైతం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా 18 రకాల పోస్టులు అటెండర్ ఫార్మా సాంకేతిక ఎలక్ట్రిసిటీ తదితర పోస్టులు ఉన్నట్టు ఆయన తెలిపారు. ఇక జూన్ జూలైలో నా యొక్క షెడ్యూల్ న త్వరలోనే విడుదల చేస్తానని తెలిపారు.



రాజకీయాల్లోకి పక్క ప్లాన్ తో...

ఎవరు ఎన్ని చెప్పినా ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి రావడం ఖాయం అంటున్నారు సుంకిరెడ్డి. తాటాకు చప్పులకు భయపడేది లేదు. విలాస వంతమైన జీవితాన్ని వదిలి అమెరికా నుంచి సొంతగడ్డకు వచ్చాను. వచ్చే ఎన్నికల్లో ప్రజల ఆశీర్వాదంతో కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచి తీరుతాను. ఇప్పటికే పార్టీలు వచ్చి సమాలోచనలు చేస్తున్నారు. త్వరలోనే ప్రతిష్టమైన రాజకీయ పార్టీలో చేరి ఎన్నికల రంగంలోకి దిగుతాను. సమర్థ రాజకీయ నాయకులు ఎన్నికల్లో గెలవడం ద్వారానే ఈ నియోజకవర్గం అభివృద్ధి ప్రాంతాల్లో నడుస్తుందని విశ్వాసం ఉంది.

అభివృద్ధి లక్ష్యంగా ముందుకు



ఎవరికైనా రాజకీయ భవిష్యత్తు కోసమే ప్రజలలో ఉంటారు. ఆయన మాత్రం అలా కాదు ఇప్పటికే సుమారు 30 కోట్లు ఖర్చు చేసి నిరుపేదలకు సహాయ సహకారాల అందిస్తున్నారు. ఆయన ఇప్పటికే 850 మంది పేషంట్లను వివిధ ఆసుపత్రులకు పేషెంట్లను చేర్చి వారి ఆరోగ్యాలను కాపాడారు. 9 అంబులెన్సులు సొంత ఖర్చుతో నిర్వహిస్తున్నారు. పూర్వకాలం నాటి దేవాలయాలు శిథిలావస్థలో ఉన్న వాటిని గుర్తించి వాటిని పునరుద్ధరణ చేశారు. 50 వాటర్ ప్లాంట్లలో ఇప్పటికే 25 వాటర్ ప్లాంట్ ను పూర్తి చేయించాను. 500 కిలోమీటర్ల రోడ్డును నిర్మించారు. వివిధ కారణాలతో అనారోగ్యాల బారిన పడిన వెయ్యి మందికి మెడికల్ సహాయం అందించారు.

నేటి నుంచి సదరం బుకింగ్.,

నవతెలంగాణ- ఆత్మకూరు

వనపర్తి జిల్లాలో సదరం సర్టిఫికెట్లు ఏప్రిల్ 2023 ఒక నెలకు మాత్రమే ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి నందు వారం సదరన్ క్యాపులు నిర్వహించనున్నట్టు జిల్లా సూపర్డెంట్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, వనపర్తి వారు ఒక ప్రకటనలు పేర్కొన్నారు. దీనికిగాను ప్రజలు మీసేవ కేంద్రాలలో సోమవారం సాయంత్రం 4.00 గంటలకు ప్రారంభమవుతుందన్నారు. స్లాట్ బుకింగ్ చేసుకొని మీకు సూచించిన తేదీలలో వనపర్తి జనరల్ ఆసుపత్రి నందు డాక్టర్ల చేత వికలత్వ నిర్ధారణ పరీక్ష చేయించుకోవాలన్నారు. సదరంకు వచ్చేవారు ఆధార్ కార్డు జిరాక్స్ ,మీసేవ రసీదు, ఒక పాస్ పోర్ట్ సైజు ఫోటోతో మాస్కు ధరించి క్యాంప్ కు రావాల్సిందిగా జిల్లా సూపర్డెంట్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి, వనపర్తి వారు ఒక ప్రకటనలు పేర్కొన్నారు.

భార్గవినగర్ ఇంట్లో చోరీ..,



నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని భార్గవి నగర్‌లో శనివారం రాత్రి దొంగతనం జరిగింది.కుటుంబ సభ్యులు అలివేలు తెలిపిన వివరణ ప్రకారం శనివారం ఇంట్లో నేను ఒకదానిని, అయితే శనివారం రాత్రి మా కుటుంబ సభ్యులు ఇంటికి వెళ్లి నిద్రించినానని అయితే రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు వచ్చి తలుపులు తాళం కోసి ఇంట్లోకి ప్రవేశించి రెండు బీరువాలు పగలగొట్టారని, బీరువాలు 30 వేల నగదు, ఒక తులం బంగారం, మరియు బియ్యం సంచి ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు . ఇట్టి డబ్బులు దేవర చేయుట నిమిత్తం ఉంచుకున్నట్లు ఆమె పేర్కొన్నారు..నాకు గల ఒక కుమారుడు హైదరాబాదులో ఉంటున్నట్లు ఆమె పేర్కొన్నది.ఇట్టి విషయంపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె పేర్కొన్నారు.

ఘనంగా ఈస్టర్ పండుగ



నవ తెలంగాణ -ఆత్మకూరు

మున్సిపాలిటీ పరిధిలోని ఖానాపురం గ్రామ శివారులో గ్రామ క్రైస్తవ సోదరులు, ఎరుషలేం ఏంటీ చర్చ్ దైవజనులు జి సుమన్, శోభ దైవ సందేశాన్ని వినిపించారు. కార్యక్రమంలో సంఘ కమిటీ సభ్యులు, కౌన్సిలర్ చెన్నయ్య క్రైస్తవ సోదరులు ఈస్టర్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆత్మకూరు పట్టణంలోని బీసీ కాలనీయందు ఎంబీ చర్చిలో పాస్టర్ జరిమియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దైవ సందేశాన్ని క్రైస్తవ సోదరులకు వినిపించారు.

నవతెలంగాణ -వనపర్తి రూరల్

జిల్లా కేంద్రంలోని హరిజనవాడలో కల్వరి టౌన్ చర్చ్‌లో ఈస్టర్ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దైవ సందేశాన్ని క్రైస్తవ సోదరులకు వినిపించారు. కార్యక్రమంలో సెక్రటరీ గంధం ప్రసాద్, రంగస్వామి,రాములు, బాల గోవిందు ,మన్నెం, కే అరుణ్ ,వేదాంత్ ,గంధంపరః జ్యోతి ,గంధం ప్రసాద్, , టీచర్ దాసు, గంధం మైకేల్ పాల్గొన్నారు

పెబ్బేరులో బంద్ ప్రశాంతం

నవ తెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు పురపాలక కేంద్రంలో ఆదివారం శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ పరిరక్షణ సమితి ఇచ్చిన పిలుపుమేరకు ఆదివారం బంధు ప్రశాంతంగా జరిగింది. పెబ్బేరులో జరిగే సంత స్థలం మొత్తం 30 ఎకరాల 19 గుంటలు ఆలయం పేరిట ఉండాలని సంత యథావిధిగా కొనసాగాలని పరిరక్షణ సమితి సభ్యులు అన్నారు. 16ఎకరాల స్థలం మున్సిపాలిటీ కేటాయించామని చెప్పడం సరైనది కాదన్నారు. మిగిలిన 14 ఎకరాల స్థలాన్ని అన్యాక్రాంతం చేయడానికి అధికార పార్టీ పాలకవర్గం కుట్ర పన్నుతుందని దీని నిరసిస్తూ బందుకు పిలుపునివ్వడంతో బందు పాటించిన వ్యాపార దుకాణాలకు సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పరిరక్షణ సమితి సభ్యులతోపాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు మోటార్ సైకిల్ పై తిరుగుతూ బందును ప్రశాంతంగా జరిగేలా చూశారు.

నేడు ప్రజా ప్రతినిధులకు, అధికారులకు సమీక్ష

నవ తెలంగాణ- వీపనగండ్ల

మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం మండల ప్రజా ప్రతినిధులకు, అధికారులకు స్వచ్ఛభారత్ పేస్2 పై అమావాస్య 10:30 గంటలకు నిర్వహించడం జరుగుతుందని మండలంలోని సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి అధికారులు ఫీల్డ్ అసిస్టెంట్లు వి ఓఏలు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు.

నేడు మహాదీక్షను జయప్రదం చేయండి

నవ తెలంగాణ- వీపనగండ్ల

హైదరాబాదులోని ఇందిరా పార్క్ దగ్గర ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సోమవారం ఆధ్వర్యంలో పేపర్ లీకేజీల సంఘటనపై మహాదీక్ష నిర్వహించడం జరుగుతుందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి రామకృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పేపర్ లీకేజీ పై కొంతమంది రాజకీయ లబ్ధి కోసం చేస్తున్నారని సిట్టింగ్ జడ్జితో న్యాయ విచరణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సోమవారం నిర్వహించే మహాదీక్షకు ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు

టీడీపీ బలోపేతానికి కృషి

నవతెలంగాణ -వీపనగండ్ల

కొల్లాపూర్ నియోజక వర్గంలో టీడీపీ బలోపేతంకోసం ప్రతి కార్యకర్త కృషిచేయాలని కొల్లాపూర్ నియోజక వర్గ టీడీపీ నేత డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో టీడీపీ జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో టీడీపీ హయంలోని అభివృద్ధి జరిగిందన్నారు. సంక్షేమ పథకాలు పెన్షన్లు గోపాల్ దీన్నే రిజర్వాయర్ నిర్మించినట్లు తెలిపారు.

ఎండీ గౌస్‌కు సన్మానం



నవ తెలంగాణ- పెబ్బేరు

ఉత్తమ టీడీపీ కార్యకర్త ఎండీ గౌస్‌ను ఆదివారం ఉమ్మడి పెబ్బేరు, శ్రీ రంగాపురం మండలంలో తెలుగుదేశంపార్టీ నాయకులు కార్య కర్తలు శాలువా పూలమాలల తో మెమోట్ ఇచ్చి ఘనంగా సన్మానం చేశారు. తెలుగుదేశం పార్టీ 41వ,వసంతాల సందర్భంగా టీడీపీ గౌస్‌కు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు హిందూపురం ఎమ్మెల్యే సినీహీరో నందమూరి బాలకృష్ణ, తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ ఉత్తమ కార్యకర్తగా ఎన్నికైన సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఉమ్మడి పెబ్బేరు, శ్రీ రంగాపురం మండలం నాయకులు సీనియర్ ఎన్టీఆర్ అభిమాని ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు ఇంటి పేరునే టీడీపీగా మార్చుకున్న టీడీపీగౌస్‌కు ఉత్తమ అవార్డు రావడం ఎన్టీఆర్ అభిమానులకు టీడీపీ నాయకులకు చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు ఎన్టీఆర్ అభిమాని సితార వెంకటేశ్వర్లు, పెబ్బేర్ మున్సిపల్ పట్టణ అధ్యక్షులు గోల్డ్ బాలస్వామి, శ్రీరంగాపూర్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వి. మాధవరెడ్డి , టిఎస్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు జె. కిషోర్ కుమార్ రెడ్డి,జె. వెంకటేష్ , భీష్మ , రసమోని శ్రీనివాసులు, యస్. సీతారమన్ గౌడ్, డాక్టర్ బాషా, రమేష్ , సుధాకర్ ,అఖిల్ చారి ,రాము, ఈశ్వర్ తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు సీనియర్ ఎన్టీఆర్ అభిమానులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌కు తరలిన సీపీఐ(ఎం) కార్యకర్తలు



నవతెలంగాణ- వీపనగండ్ల

హైదరాబాదులోని ఎగ్జిబిషన్ గ్రౌండ్లో ఉభయ కమ్యూనిస్టు పార్టీలు సీపీఎం, సీపీఐఎం సంయుక్త సమావేశం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశానికి వీపనగండ్ల మండలంలోని సంగినేనిపల్లి, బొల్లారం, వీపనగండ్ల పలు గ్రామాల నుంచి సీపీఎం కార్యకర్తలు నాయకులు హైదరాబాద్ తరలి వెళ్లారు. భవిష్యత్తులో చేపట్టే ఉమ్మడి కార్యాచరణపై ఇరు పార్టీల జాతీయ ప్రధాన కార్యదర్శులు డి రాజా సీతారాం ఏ చూరి, సమావేశంలో చర్చించడం జరిగింది తరలి వెళ్లిన వారిలో సీపీఎం మండల నాయకులు సంగినేనిపల్లి గ్రామ సర్పంచ్ ఆర్, మౌలాలి, మురళి , సిహెచ్ వెంకటయ్య, నాగరాజు, వెంకటేశ్వర్ గౌడ్, రామకృష్ణ వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు: తొలిసారి సీపీ(ఐ)ఎం ముఖ్యనాయకులు హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో జరిగే సభలకు అమరచింత, ఆత్మకూరు మండలాల ముఖ్యనేతలు ఆదివారం తరలి వెళ్లారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి కే విజయ, రాములు, మండల కార్యదర్శి రాబర్ట్, సహాయ కార్యదర్శి మోషే, లక్ష్మీనారాయణ, నరసింహ శెట్టి, నాగరాజు, బుచ్చన్న పాల్గొన్నారు.

పానగల్ : కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను అరికట్టేందుకు వామపక్షాలు ఐక్యంగా ఉండి పోరాటం చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఏం బాల్యానాయక్ అన్నారు. కేంద్రంలో బీజేపీ పాలనను అంతంచేయడానికి వామపక్షాల ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహిస్తున్న సభను జయప్రదం చేయాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో పానగల్, వీపనగండ్ల, మండలంలో నుంచి సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మండల కమిటీ సభ్యులు ముఖ్య కార్యకర్తలు శనివారం తరలివెళ్లారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు బాల్యానాయక్ మాట్లాడుతూ.. బీజేపీ పాలనలో ప్రజలకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. బీజేపీ పాలనలో కార్పొరేట్ శక్తులకు ఉపయోగపడే విధంగా ఈ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బీజేపీ చేస్తున్న పాలను అంతం చేయడానికి వామపక్షాలు ఐక్యత కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు సింగినేనిపల్లి గ్రామ సర్పంచ్ మౌలాలి, సీపీఎం నాయకులు వెంకటస్వామి, ఆంజనేయులు, ఏం వెంకటయ్య, వెంకటయ్య, భగత్, భాస్కర్, మురళి, ఐద్వా మహిళా సంఘం నాయకురాలు సాయినీల, రామచంద్రయ్య గౌడ్, తిరుపతయ్య ు పాల్గొన్నారు..

తాటీకల్లు కోసం బారులు ?

- కల్తీ లేని కల్లుకు బారులు తీరిన మద్యం ప్రియులు.
- వేసవిలో చల్లదనానికి మక్కువ చూపుతున్న మద్యం ప్రియులు.

నవతెలంగాణ- బాలానగర్

వేసవిలో చల్లదనాని కోసం మద్యం ప్రియులు తాటి చెట్ల వరకు స్వచ్ఛమైన తాటికల్లు కోసం మద్యం ప్రియులు ఎగబడుతున్నారు. వేసవిలో బీర్ల ధర పెరగడంతో కొంతమంది మద్యం ప్రియులు అన్నారు. ఉదయాన్నే లేచి తాటి చెట్లకు వద్ద వెళ్లి వంద రూపాయలకు సీసా చొప్పున కొనుగోలు చేస్తున్నారు. బీర్ షాపులు అయిత ఒక బీరు 180 రూపాయలు ధర ఉండటంతో చాలామంది తాటి చెట్టు ఈత వనాలకు వెళ్లి తమ ఇండ్లలో తెచ్చుకుంటున్నారు .కల్తీ లేని కణ ు చెట్టు పైనుంచి తెచ్చిన కల్లునే విక్రయిస్తున్నారు.ఏలాంటి కల్తీ లేదని గీతా కార్మికులు అంటున్నారు.మహబూబ్‌నగర్ జిల్లా పలు ప్రాంతాల నుండి తాటికల్లు తాటి నుంజలు ఈ వేసవిలో ఎక్కువగా చల్లదనం కోసం ప్రజలు మక్కువ చూపుతుంటారు.కొందరు తమ జీవనం కోసం తాటి చెట్ల నుండి నుంజలను తెచ్చి షాద్‌నగర్ జడ్చర్ల మహబూబ్‌నగర్ పట్టణాలలో వంద రూపాయలకు డజన్ చొప్పున తాటి నుంజలను విక్రయిస్తుంటారు.తాటి నుంజల కోసం ప్రయాణికులు నుంజలను డజన్ చొప్పున తీసుకు వెళతుంటారు.





సీపీఐ ఇంటింటి పాదయాత్ర కమిటీ ఎన్నిక

నవ తెలంగాణ- మరికల్



మరికల్ ఈ నెల14 నుంచి ప్రారంభమయ్యే పేట నియోజకవర్గంలోని సీపీఐ ఇంటింటి పాదయాత్ర కార్యక్రమానికి నియోజకవర్గ నూతన కమిటీని ఎన్నుకున్నట్లు సీపీఐ పేట జిల్లా కార్యదర్శి కొండన్న ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటింటి పాదయాత్ర నూతన కమిటీలో పి.వెంకటేష్, సహాయ కార్యదర్శిగా రాములు, మాసన్న, దేవదాసు, మోహన్, అంజమ్మ, మహ మూద్, తదితరులను కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

ఆర్థిక సహాయం అందజేత

నవతెలంగాణ - అచ్చంపేట రూరల్



నేతాజీ క్రికెట్ క్లబ్ అచ్చంపేట క్రీడకారుడు పర్వతాపురం రాము ఇటీవల అనారోగ్యంతో హైదరాబాద్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. రాము కుటుంబ సభ్యులు ఆర్థికంగా ఇబ్బందులు ఉండటంతో నేతాజీ క్రికెట్‌క్లబ్ సభ్యులు వారికి అండగా ఉండి వారికి తోచిన విధంగా ఆర్థిక సాయం అందజేశారు. మొత్తం రూ. 58వేల రూపాయలు రాముకుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ క్రికెట్ క్లబ్ సభ్యులు చంద్రమౌళి, వెంకటేష్, రేణు, మూస, వసంత్, రవి, సుబ్రహ్మణ్యం, సురేష్, జహూర్, బ్రహ్మం, శ్రీను, మనోహర్, శ్రీధర్, వేణు, జయనంద్, పురుషోత్తం పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్ఎస్‌లకు బుద్ధిచెప్పండి

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్ కుమార్‌రెడ్డి



నవతెలంగాణ- కల్వకుర్తి

రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తగిన గుణపాఠం చెప్పాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కురుమిద్దలో ఆదివారం గడపగడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీశ్రేణులు గ్రామంలో భారీర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే 500 కే సిలిండర్ ఇస్తామని, పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గిస్తామని ఆయన అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో తొక్కాయని మండి పడ్డారు. ఆ పార్టీలకు ఓట్లు అడిగే నైతిక హక్కు లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం తాలూకా అధ్యక్షుడు అనిల్‌గౌడ్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ దామోదర్ రెడ్డి, నాయకులు గోపాల్, శేఖర్, సైదులు యాదవ్, కృష్ణయ్య గౌడ్, వినోద్, శివకృష్ణ, పర్వతాలు, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం



నవతెలంగాణ - అచ్చంపేట రూరల్

కష్టపడి సాధించుకున్న తెలంగాణలో సీఎం కేసీఆర్ అందిస్తున్న సంక్షేమ పథకాలతో రాష్ట్ర ప్రజలు సుఖంగా బతుకుతున్నారని ఎమ్మెల్యే గువ్వల బాలరాజుఅన్నారు. ఆదివారం పట్టణంలోని సంశు ఫంక్షన్‌హాల్‌లో జరిగిన బీఆర్ఎస్‌ఆత్మీయ సమ్మేళనంలో జీబీఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్‌పర్సన్ శ్రీమతి గువ్వల అమలతో కలిసి పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఆలోచించి తెలంగాణ ప్రజలే కాకుండా భారత ప్రజలందరూ బాగుండాలనే ఉద్దేశంతో దేశ రాజకీయాల్లోకి వెళ్లడం జరిగిందన్నారు. పార్టీకోసం కష్టపడి పనిచేస్తున్న తన అన్నదమ్ములు, అక్కచెల్లెలు అందరికీ రుణపడి ఉంటామన్నారు. అచ్చంపేటను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసేందుకు కష్టపడుతున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతుసమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు మనోహర్, మండల అధ్యక్షుడు పర్వతాలు ముదిరాజ్, ఎంపీపీ శాంతాబాయి లోక్యానాయక్, మున్సిపల్ చైర్మన్ నర్సింహ గౌడ్, జెడ్పీటీసీ మంత్రీయనాయక్, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు రాజేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ శ్రీమతి అరుణ, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ శైలజ, స్థానిక నాయకులు ప్రతాప్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, వివిధగ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, యూత్ అధ్యక్షులు, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేడు కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి

నవతెలంగాణ- అచ్చంపేట రూరల్



సోమవారం ఉదయం 10గంటలకు అచ్చంపేటలో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడిని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు నాయకులు పాల్గొని విజయవం తం చేయాలని యూత్ కాంగ్రెస్ తాలూకా అధ్యక్షుడు బద్దుల అజయ్ యాదవ్ కోరారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలో నిర్వ హించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. యువజన కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఇన్‌చార్జిలు సురభి జీ. రమేష్‌బాబు, జిల్లా డీసీసీ అధ్యక్షుడు డాక్టర్ వంశీకృష్ణ ఆదేశా నుశారం నేటి ఉదయం 10గంటలకు అసెంబ్లీ కేంద్రంలో ఉన్నటువంటి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్లను ముట్టడి చేయాలని పిలుపునివ్వడం జరిగిందని, అందులో భాగంగానే పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసును ముట్టడి చేయనున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పదోతరగతి పరీక్షాపత్రాల లీకేజీలు జరిగినప్పటి నుంచి అధికార పార్టీ ఎమ్మెల్యేలు అంటి పట్టనట్టుగా వ్యహరించడంతో రాష్ట్రంలో ఎంతోమంది విద్యార్థులు, నిరు ద్యోగుల జీవితాలను అబాసుపాలు చేసి నిమ్మ కు నీరెత్తనట్లు వ్యవహరించడం బాధాకరమని, అధికార టీఆర్ఎస్ ఎమ్మెల్యేల క్యాంప్ ఆఫీసులను ముట్టడించనున్నట్లు తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయ కులు, యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ పాల్గొని ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

బీఎస్పీ జిల్లా అధ్యక్షుడిగా కారంగి బ్రహ్మయ్య

నవతెలంగాణ -కందనూలు



బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా.ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నాగర్ కర్నూల్ జిల్లా బీఎస్పీ పార్టీకి అధ్యక్షుడిగా కారంగి బ్రాహ్మయ్యను నియ మించారు. కొల్లాపూర్ అసెంబ్లీ, పెం ట్లవెల్లి గ్రామానికి చెందిన కారంగి బ్రా హ్మయ్య వృత్తి రీత్యా ఆర్ఎంపీ డాక్టర్, గతంలో స్వేరోస్ నెట్వర్క్‌లో పని చేశారు. బీఎస్పీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డా. ఆర్ఎస్పీ జీవితాన్నీ 'బహుజనుడు' పేరుతో సినిమా తీస్తే, ఆ సినిమాకు నిర్మాతగా వ్యవహరించారు. నాగర్ కర్నూల్ అసెంబ్లీకి పూర్తి సమయం కేటాయించి, రానున్న అసెంబ్లీ ఎన్నికల వరకు పార్టీనీ క్షేత్ర స్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు.

చలివేంద్రం ప్రారంభం

వనపర్తి రూరల్: జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఆదివారం చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ జి మహేశ్వరి మా ట్లాడుతూ.. ఆర్టీసీబస్సులో ప్రయాణించే ప్రయా ణికులు ఎండాకాలంలో ఎండల తీవ్రత చాలా ఎక్కువగా ఉండటంతో ప్రయాణికులను దృష్టిలో ఉంచుకొని వారికి చలివేంద్రం సౌకర్యం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ మేనేజర్ చంద్రమౌళి, డిపో హెడ్‌గాడ్ శ్రీనివాస్‌రెడ్డి, ఎడీసీ వెంకటేష్, ఆంజనేయులు గౌడ్, డ్రైవర్ కేవీ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



కల్వకుర్తి పై కన్ను..?

- పోటీలో అనేకమంది నాయకులు
- ఎన్నికల బరిలో నిలిచేది ఎవరో..?

నవతెలంగాణ- కల్వకుర్తి







రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలకు గడువు దగ్గర పడుతుండడంతో ఈసారి ని యోజకవర్గంలో పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుపొందాలని పలువురు నాయకులు కల్వకుర్తి నియోజకవర్గంపై దృష్టి సారించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుంచి పోటీ చేసేందుకు పలువురు ముఖ్య నాయకులు ఇప్పటినుంచే ప్రయత్నాలు మొదలుపెట్టారు. పోటీచేసేందుకు అనేక మంది పోటీపడుతున్నప్పటికీ చివరకు ఎన్నికల బరిలో నిలిచేది ఎవరో అనే చర్చ నియోజకవర్గంలో జోరుగా సాగుతుంది. మరి కొంతమంది నాయకులు పార్టీలతో పని లేకుండా సామాజిక సేవ కార్యక్ర మాలతో నియోజక వర్గంలో దూసుకుపోతున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి కల్వకుర్తి నియోజకవర్గం అసెంబ్లీ ఎన్నికలు రసవత్తరంగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.

బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచేందుకు కసిరెడ్డి ప్రయత్నాలు

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ అభ్యర్థిగా పోటీచేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న జైపాల్‌యాదవ్‌సైతం మరోసారి పోటీ చేసేందుకు ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. గత ఎన్నికలలో స్వల్ప ఓట్ల మెజార్టీతో జైపాల్ యాదవ్ గెలుపు పొందారు. నాగర్‌కర్నూల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఠాగూర్ బాలాజీ సింగ్ సైతం రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఇక్కడి నుంచి పోటీచేసేందుకు ప్రయత్నిస్తున్నారు. టీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గోలిశ్రీనివాస్‌రెడ్డి సైతం అధికార పార్టీ టికెట్‌కోసం ముమ్మరంగా ప్రయత్నిస్తున్నారు. దీంతో అధికార పార్టీ టికెట్ ఎవరికీ వస్తుందో అన్నది అంతుచిక్కడం లేదు.



కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచేది ఎవరో..?



రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి నియోజ కవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో ఎవరు నిలుస్తారు అన్నది అంతుచిక్కడం లేదు. మాజీ ఎమ్మెల్యే వంశీ చంద్‌రెడ్డి ఢిల్లీకి పరిమితం కావడంతో నియోజవర్గంలో ఈసారి కొత్త నాయకుడిని ఎన్నికల బరిలో నిలపాలని స్థానిక నాయకులు కోరుతున్నారు. ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసేందుకు ప్రయ త్నాలు చేస్తు న్నారు. రెండు నెలల క్రితం కాంగ్రెస్ పార్టీలో చేరు తున్నారని చర్చ జరిగినప్పటికీ కొన్ని కారణాలవల్ల చేరిక వాయిదా పడింది. ఇద్దరిలో ఎవరైనా ఒకరు బరిలో ఉంటారా లేదంటే రేవంత్ రెడ్డి కుటుంబం నుంచి కొత్త వ్యక్తి పోటీలో ఉంటారా అన్నది తేలాల్సి ఉంది.

బీజేపీ అభ్యర్థిగా మరోసారి బరిలో ఆచారి..





నియోజకవర్గం నుంచి బిజెపి అభ్యర్థిగా ఇప్పటికే ఐదు పర్యాయాలు పోటీ చేసిన ఆచారి 2014, 2018 అసెంబ్లీ ఎన్నికలలో స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఈసారి ఎలాగైనా గెలుపొందాలన్న ఉద్దేశంతో ముందుకు సాగు తున్నారు. ఆరోసారి ఎన్నికల బరిలో నిలిచే అవకా శం ఉంది. ఇక్కడ బిజెపి టికెట్ అడిగే మరో నాయకుడు లేకపోవడం వల్ల ఆయననే పోటీ చేసే అవకాశం ఉంది.

ఉప్పల వెంకటేష్ ఎన్నికల బరిలో నిలుస్తారా..!



తలకొండపల్లి జెడ్పీటీసీ సభ్యులు, ఉప్పల చారిటబుల్ ట్రస్ట్‌చైర్మన్ ఉప్పల వెంకటేష్ రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలో నిలుస్తారా అన్నది అంతుచి క్కడం లేదు. ట్రస్ట్ ద్వారా నియోజ వర్గంలో అనేక సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతూ ముందుకు సాగుతున్నారు. గత స్థానిక సంస్థల ఎన్నికలలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ నుంచి అభ్యర్థులను నిలి పి క్లీన్ స్వీప్ చేశారు. మరోసారి ఫార్వర్డ్ బ్లాక్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలుస్తారా లేకుంటే ఏదైనా ఒక పార్టీలో చేరుతారా అన్నది తేలాల్సి ఉంది. మొత్తం మీద కల్వకుర్తి నియో జకవర్గ ఓటరు ప్రతి అసెంబ్లీ ఎన్నికలలో విలక్షణమైన తీర్పు ఇస్తూ వస్తున్నారు. ఈసారి ఎలాంటి పరిస్థితులు ఉంటాయో చూడాలి.

లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ



కల్వకుర్తి టౌన్: మండల పరిధిలోని వివిధ గ్రామాల లబ్ధిదారులకు మంజూరైన కల్యా ణలక్ష్మి చెక్కులను పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. కల్యాణ లక్ష్మి పథకం ద్వారా పేద మధ్యతరగతి ప్రజలకు ఎంతోమేలు జరు గుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయని చెప్పారు. మొత్తం 63మంది లబ్ధిదారులకు ఈ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ శాంతకుమారి, ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ కొండూరు గోవర్ధన్, మున్సిపల్ చైర్మన్ సత్యం, మార్కెట్‌కమిటీ చైర్మన్ విజయ్‌గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, మార్కెట్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలకు బీఆర్ఎస్ అండ

- మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి



వెల్దండ: తెలంగాణ రాష్ట్ర సాధనతో పాటు పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండే ఏకైక పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన రాష్ట్ర పరిశీలకులు, జీ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండలం కేంద్రంలోని తోడేటి చిన్నారెడ్డి నిర్వహించిన వెల్దండ ఉమ్మడి మండల బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనానికి మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు... ప్రతి కార్యకర్త తెలంగాణ ఏర్పాటుకు ముందు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత రాష్ట్ర అభివృద్ధి ఏ విధంగా ఉందో ప్రతి ఒక్కరికి చెప్పే విధంగా ఉండాలన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్ర బంగారు తెలంగాణగా మారడం కళ్లారా చూస్తున్నా మన్నారు. ప్రతి కార్యకర్త ఈ బంగారు తెలంగాణలో ఇప్పటికే భాగస్వాములైయ్యారని, ముందు ముందు పార్టీకి అండగా ఉంటూ రాష్ట్ర ముఖ్యమంత్రికి ఎల్లవేళలా బాసటగా నిలవాలన్నారు. ప్రతిపక్ష పార్టీల ఎత్తుగడలను చిత్తు చేస్తూ కార్యకర్తలు గ్రామాలలో రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల తీరును ప్రతి ఒక్కరికి తెలియజేయాలని సూచించారు. రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షిస్తూ ప్రతి ఒక్కరూ రాబోవు ఎన్నికలలో రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు , ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు అండగా నిలవాలని ఆయన కోరారు. అంతకుముందు మండల కేంద్రంలోని బుధార్‌పేట ఆంజనేయ స్వామి ఆలయంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ పూజలు నిర్వహించి మండల కార్యకర్తలతో కలిసి ర్యాలీగా శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతరం శ్రీశైలం హైదరాబాద్ జాతీయ రహదారిపై మహిళలతో కలిసి బతుకమ్మ ఆటలు ఆడారు. అనంతరం తోడేటి చిన్నారెడ్డి గార్డెన్ చేరుకుని రాష్ట్ర పరిశీలకులు మహేందర్రెడ్డితో కలిసి బీఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు భూపతిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ పద్మావతి, జిల్లా పరిషత్‌వైస్‌చైర్మన్ బాలాజీ సింగ్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాస్ రెడ్డి, చైర్మన్ భాస్కర్‌రావు, వైస్ చైర్మన్ సంజీవ్ యాదవ్, మండల రైతు సమితి అధ్యక్షుడు భాస్కర్ రావు తదితరులు ఉన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక..

బీజేపీ బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా పనిచేసిన అన్నేపు వెంకటేష్ ముదిరాజ్ ఇటీవల బీజేపీ పార్టీకి రాజీనామా చేసి ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో మాజీ మంత్రి, ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌లు బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

రాజ్యాంగం రచించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్

- అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ సభలో ఎమ్మెల్యే మర్రి

బిజినేపల్లి- నవతెలంగాణ

అంబేద్కర్ భగవద్గీత కురాన్ బైబిల్ వంటి గ్రంథాల కంటే పవిత్రమైన రాజ్యాంగాన్ని రచించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి కొనియాడారు. ఆదివారం మండల పరిధిలోని అల్లిపూర్, సాయిన్‌పల్లి, గౌరారం గ్రామాల్లో అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ప్రతి గ్రామాల్లో అంబేద్కర్ వంటి మహనీయుని విగ్రహాలు ఏర్పాటుచేసుకోవడం ఎంతోశుభ పరిణామం అని అన్నారు. మనువాదాన్ని మట్టు పెట్టడం కొరకే రాజ్యాంగం రచించి భారతీయుల జీవితాలలో వెలుగులు నింపిన గొప్ప వ్యక్తి అని కొనియా డారు. తెలంగాణ ఏర్పడిన 9 సంవత్సరాలు కాలంలో రైతులు పేదలకోసం వివిధ సంక్షే మ పథకాలు ప్రవేశపెట్టామని, రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి వంటి పథకాలను ప్రవేశపెట్టి పేదల జీవితాలలో వెలుగులు నింపామని గుర్తు చేశారు. అతి త్వరలో గృహలక్ష్మి అనే పథకంతో మహిళల పేరు మీద డబుల్ బెడ్రూం ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుం దని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంగానమని కిరణ్, ఎంపీపీ శ్రీనివాస్‌గౌడ్, దళిత సంఘం జిల్లా నాయకులు మంగివిజయ్, పీఏసీ ఎస్ చైర్మన్ బాలరాజ్‌గౌడ్, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పులిందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.



బీజేపీని తెలంగాణ నుంచి తరిమికొట్టాలి

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి

నవతెలంగాణ-ధరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని కేఎస్ ఫంక్షన్‌హాల్‌లో గద్వాలటౌన్ బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్లకృష్ణమోహన్‌రెడ్డి, ఎమ్మెల్సీ జిల్లా ఇన్‌చార్జి తక్కెళపల్లి రవీందర్రావు హాజరయ్యారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. తెలంగాణప్రభుత్వం ఏర్పాటు తర్వాత పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతిపేద కుటుంబానికి అందిస్తున్నామని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో ఏదైనా ఒకటి ప్రతి కుటుంబానికి చేరింది అనడంలో ఎలాంటి అతియోశక్తి లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి ఒక్క పైసా అభివృద్ధినిధులు కేటాయించకపోగా ఇక్కడ జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల నిర్వీర్యానికి ప్రతిక్షణం కుట్రలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. కులం, మతం పేరుతో రాజకీయాలు చేస్తూ పబ్బం కడుపుతున్న బీజేపీ పార్టీని తెలంగాణ రాష్ట్రం నుంచి కూకటి వేళ్లతో సహా పెకిలించి వేయాలని కార్యకర్తలకు, ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యకర్తల త్యాగాలతో నేడు పార్టీ పటిష్టంగా ఉందని, వచ్చే ఎన్నికల్లో మూడోసారి సీఎం కేసీఆర్‌ని ముఖ్యమంత్రిగా కూర్చోబెట్టే బాధ్యత ప్రతి నాయకుడు, కార్యకర్తపై ఉందని పిలుపునిచ్చారు. నిజాయితీగా పని చేసే నాయకుడు, కార్యకర్తకు తప్పనిసరిగా పార్టీలో గుర్తింపు ఉంటుందని తెలియజేశారు. అనంతరం తొమ్మిదేళ్ల కాలంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గద్వాల పట్టణంలో చేస్తున్న వివిధ అభివృద్ధి పనులను కార్యక్రమంలో వివరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గతం లో గత పాలకుల నిర్లక్ష్యంతో గద్వాల పట్టణంలో ఎలాంటి అభివృద్ధిని చోటు చేసుకోలేదన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాతనే సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ గారి సహకారంతో 26 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలను చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా గద్వాల పట్టణంలోని ప్రతి వార్డులో పట్టణ ప్రకృతి వనాలను ఏర్పాటు చేశామన్నారు. స్మశాన వాటికలు, డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. అదేవిధంగా వార్డులో నాణ్యత మైన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ప్రతి ఇంటికి మంచినీటి సౌకర్యం అందజేయడం జరుగుతుందని తెలియజేశారు. అన్ని కులాలకు గద్వాల పట్టణంలోని కమిటీ హాల్ నిర్మాణానికి నిధులను కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. గద్వాల పట్టణంలో గత ప్రభుత్వాలు చేయలేని కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేడ్ మార్కెట్ నిర్మాణం, సంఘాల చెన్నకేశవ పార్కు, నూతన బస్టాండ్ నిర్మాణం, 300 పడకల ఆసుపత్రి, నర్సింగ్ కాలేజ్, ఆడిటోరియం, ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తూ గద్వాల పట్టణం రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల కంటే గద్వాల పట్టణం అభివృద్ధి దశలో ముందు ఉందన్నారు. భవిష్యత్‌లో కేటీఆర్ సహకారంతో గద్వాల పట్టణ రూపురేఖలు మార్చి గద్వాల పట్టణంలో రాష్ట్రంలోనే నెంబర్‌వన్ స్థానంలో తీర్చిదిద్దే విధంగా కృషి చేస్తామని పేర్కొన్నారు. గతంలో మున్సిపాలిటీ కౌన్సిలర్లు అవినీతికి పాల్పడేవారు కానీ నేడు మున్సిపాలిటీ బీఆర్ఎస్ కౌన్సిలర్లు నీతి నిజాయితీకి మారుపేరు అని కొనియాడారు. మరొక్కసారి సీఎం కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యేవిధంగా ప్రతి ఒక్కరూ ఆశీర్వదించారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వాలతో పోల్చుకుంటే తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కేటీఆర్, ఎమ్మెల్యే సహాయం సహకారంతో గద్వాల పట్టణంలో అన్ని వార్డుల్లో ప్రజలకు ఉపయోగకరమైన కార్యక్రమాలను నిర్వహిస్తూ ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని విధాలుగా ప్రగతిని తీసుకెళ్లడం జరుగుతుంది. మున్సిపాలిటీ అభివృద్ధి భాగంగా ఆధునీకరణమైన పరికరాలతో తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే విధంగా కొన్ని పరికరాలను తీసుకొచ్చి మున్సిపాలిటీ సంబంధించిన పనులలో ఉపయోగించి పనులను త్వరగా అయ్యే విధంగా కృషి చేయడం జరుగుతుందన్నారు. త్వరలో వైకుంఠ రథాన్ని ప్రజలకు అందుబాటులో తీసుకు రావడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్, రాష్ట్ర వినియోగదారుల ఫోరం చైర్మన్ గట్టు తిమ్మప్ప, జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబురామన్ గౌడ, వ్యవసాయ మార్కెట్‌యార్డ్ చైర్మన్ శ్రీధర్‌గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, గద్వాలటౌన్ పార్టీ అధ్యక్షుడు గోవిందు, ఆలయ కమిటీ చైర్మన్ సతీష్, కౌన్సిలర్స్ లక్ష్మీ నరసమ్మ, గీతమ్మ, నాగ లత, లక్ష్మి, అరుణ, శ్వేత, మురళి



నాగిరెడ్డి, నరహరి శ్రీనివాసులు, దౌలు, శ్రీను, నాగరాజు, నరహరి గౌడ్, కృష్ణ, శ్రీమన్నారాయణ, ఆప్షన్ నెంబర్ మోబిన్, ఆలయం కమిటీ డైరెక్టర్స్ జానకి రాములు, కమ్మరి రాము, బీఆర్ఎస్ గద్వాల టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి సాయి శ్యామ్ రెడ్డి ఉపాధ్యక్షుడు ధర్మ నాయుడు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు కోటేష్, శ్రీనివాస్ రెడ్డి, నజీర్, నాగుల యాదవ్,రామకృష్ణ శెట్టి, సుధాకర్, షుకర్,రంజిత్, రిజ్వాన్, జనార్దన్ రెడ్డి, భగీరథ వంశీ లక్ష్మణ్, కురుమన్న, చక్రధర్ రెడ్డి, రమేష్ రెడ్డి, భాను ప్రకాష్ రెడ్డి, నర్సింహులు, సీతారాములు, మోబిన్, అన్వర్ గంట రమేష్,మధు, రాముడు, అన్వర్, రఘు నాయుడు, పవన్ యాదవ్, జగదీష్, శివ శంకర్, కృష్ణ, వీరేష్, గాంధీ, విజయ్, శ్రీనివాస్, వెంకటేష్, చిన్న రాజు, బీఆర్ఎస్ పార్టీ గద్వాల టౌన్ యూత్ అధ్యక్షుడు గంజి పేట మధు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నేటి ప్రజావాణి రద్దు

నవతెలంగణ - ధరూర్

సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం రద్దు చేస్తున్నామని, ప్రజలు అర్జీలను సమర్పించుటకు కార్యాలయానికి రావద్దని కలెక్టర్ వల్లూరు క్రాంతి ఒక ప్రకటనలో జిల్లా ప్రజలను కోరారు. గద్వాల పట్టణంలో రెండు పడకల గదుల కోసం వచ్చిన దరఖాస్తులను అన్ని వార్డులలో రీ వెరిఫికేషన్ పూర్తయినా సందర్భంగా జిల్లా లోని అన్ని వార్డులలో అధికారులచే వార్డు స భలు నిర్వహించడం జరుగుతుంది. జిల్లా అధికారులు ఎవ్వరుకూడా అందు బాటులో ఉండరని తెలిపారు. సోమవారం నిర్వహించనున్న ప్రజావాణి కార్య క్రమం రద్దు చేసినట్లు తెలిపారు. జిల్లా ప్రజలు ఈ విషయం గమనించాలని సూచించారు.



పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఊట్కూర్ : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల 1999 పదో తరగతి పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఒక్కొక్కరీ యో గో క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కష్టాలలో ఉన్న వారిని ఆదుకోవాలని తీర్మానించారు.మృతి చెందిన మిత్రుల కుటుం బాలను ఆదుకోవాలని తీ ర్మానం చేశారు. ఈ ఆత్మీయ సమ్మేళ నంలో సీ. నర్సింహా, గణేష్, సత్యనా రాయణ, గోవర్ధన్‌రెడ్డి, హెచ్. నర్సింహా, రవి, శంకర్, ప్రకాష్, తిరుపతి, వెంకటేష్, రాఘ వేంద్ర, రాజప్ప, తూర్యానంద్, పవన్, శ్రీనివాస్, మహేష్ పాల్గొన్నారు.

హైదరాబాద్ తరలిన నాయకులు





నారాయణపేట టౌన్ : కేంద్రంలో బీజేపీ అనుసరిస్తున్న మతోన్మాద ,ఆర్థిక విధానాలను వ్యతిరేకిస్తూ ఆదివారం హైదరాబాద్ నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో నిర్వహించిన సమావేశానికి దామరగిద్ద మండల సీపీఎం, సీపీఐ నాయకులు బయలుదేరారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోపాల్, అంజిలయ్యగౌడ్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రశాంతంగా ఉన్న దేశంలో మతకలహాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని దుర్మార్గమైన ఆలోచనతో ఆర్ఎస్ఎస్, బీజేపీలు పాలన కొనసాగిస్తున్నాయని అన్నారు.ప్రభుత్వ సంస్థలను కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతుందని అన్నారు. బీజేపీ మతోన్మాద ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో తెలంగాణ వ్యాప్తంగా జరిగే పోరాటంలో పెద్దమొత్తంలో ప్రజలు కలిసిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు జోషి, శివకుమార్, అ శోక్, సర్పంచ్ లాలప్ప ,భాస్కర్ రెడ్డి, ప్రకాష్, భరత్, హనుమంతు, వెంకటప్ప ఉన్నారు.

ధరూర్ : సీపీఐ(ఎం) ఉభయ కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్లో నిర్వహించిన రాష్ట్ర సదస్సుకు జోగులంబ గద్వాల జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు తరలివెళ్లారని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి తెలిపారు. రాష్ట్రంలో రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్రం లో మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా, లౌకిక శక్తుల ఏకీకరణ లక్ష్యంగా రెండు పార్టీలు రాష్ట్ర సమగ్రాభివృద్ధికి నిరంతరం పోరాటాలు చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జీ.రాజు , మద్దిలేటి, పరం జ్యోతి, ఉప్పేర్ , నర్సింహా , ఈదన్నా , రాములు , మండల కార్యదర్శులు నర్సింహా , వెంకటేశ్వర్లు , నాయకులు సవరన్న , దేవదాస్ , గంగన్న , చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

చేనేత కార్మికులను ఆదుకోవాలి

నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవాలని చిన్నపొర్ల గ్రామ చేనేత



సహకార సంఘం మాజీ అధ్యక్షుడు భోగం లక్ష్మీనారాయణ అన్నారు. ఆదివారం మండలంలోని చిన్నపొర్ల గ్రామంలో పద్మశాలి సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఊట్కూర్ , చిన్నపొర్ల, పెద్దపొర్ల, పగిడి మారి, పులిమామిడి తదితర గ్రామాల్లో పద్మశాలి కులస్తులను కలిసి సభ్యత్వాన్ని నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షుడు భోగం లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం చేనేత కార్మికులను ఆదుకోవాలని కోరారు.50 సంవత్సరాలు నిండిన చేనేత కార్మికులందరికీ ఆసరా పింఛన్లను మంజూరు చేయాలని ,ఇల్లు లేని కార్మికులకు డబుల్ బెడ్రూం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత కార్మికులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో సంఘం నాయకులు ఏర్పుల మనోహర్, యంగల్ విఠోబా, కొంకతి తిరుపతి ,మంత్రి సిద్ధప్ప, దత్తు, రాము, భోగం కిష్టయ్య లక్ష్మి, మహేష్ పాల్గొన్నారు.

డోలారోహణంలో నాయకులు



ధరూర్ : జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని జమ్మిచెడ్ గ్రాచెందిన 5 వార్డు కౌన్సిలర్ శారద సురేష్ కూతురి కుమారుడి ప్యారడైజ్ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన డోలారోహణంలో అద్విక్ హాజరై ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా కోశాధికారి జమ్మి చెడు కార్తీక్, కేటి దొడ్డి సర్పంచు వీరేష్ ,యువరాజ్, బీసన్న, సుందర్, సిద్ధప్ప, రంగస్వామి, నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలు

ధరూర్ : కార్యకర్తలే పార్టీకి పట్టుగొమ్మలు అని గద్వాల మున్సిపాలిటీ చైర్మన్ బీ ఎస్ కేశవ్ అన్నారు. ఆదివారం జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కే ఎస్ ఫంక్షన్ హల్‌లో గద్వాల జిల్లా ఇన్‌చార్జి తక్కెల పల్లి రవీందర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ కార్యకర్తలు మనోవేదనను వివరించారు.



బంతిపూల సాగు.. బహుబాగు

- తక్కువ పెట్టుబడి.. అధిక ఆదాయం
- పంటల సాగుపై అధికారుల అవగాహన
- ఉద్యానపంటలపై రైతుల ఆసక్తి
- ఆహ్లాదకరంగా తోటలు

నవ తెలంగాణ - నర్వ

సాంప్రదాయ పంటలు సాగు చేస్తూ నష్టాల ఊబిలో చిక్కుకున్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. అప్పుల పాలు కాకుండా ఉండేందుకు పంట మార్పిడీ చేసుకొని పలురకాల ఆదాయానిచ్చే పంటల సాగుపై వ్యవసాయ, ఉద్యానవన శాఖల అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. దీంతో నారాయణపేట జిల్లాలోని పలు ప్రాంతాల్లో రైతాంగం తక్కువ సమయంలో అధిక ఆదాయాన్ని ఇచ్చే ఉద్యాన వన పంటలపై దృష్టిసారించారు.స్థానిక అవసరాల మేరకు.. మార్కెట్‌లో గిరాకీ ఉన్న బంతిపూల సాగుపై ఆసక్తి కనబరు స్తున్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడి సాధించి అధిక లాభాలు గడిస్తున్నారు.

తక్కువ పెట్టుబడి.. అధిక ఆదాయం..

తక్కువ సమయంలో పంట చేతికొచ్చి ఆదాయాన్ని సమకూర్చే బంతిపూల సాగుపై రైతులు ఆసక్తి కనబరుస్తున్నారు. ఎకరాకు రూ.10 నుంచి 12వేల పెట్టు బడితో 40 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. సీజన్‌కు అనుగుణంగా బంతిపూల సాగు చేపట్టి కేజీ రూ.50 నుంచి రూ. 100 వరకు మార్కెట్‌లోబంతిపూలను విక్రయిస్తున్నారు. పండుగ సీజన్‌లో గ్రామాల్లో పూలను విక్రయి స్తూ మిగతా రోజుల్లో హైదరాబాద్, రాయిచూరుతో పాటు గుడి మల్కపూర్ తదితర ప్రాంతాల్లోని మార్కెట్లకు తరలించి విక్రయిస్తున్నారు.

ఆహ్లాదకరంగా సాగు..

బంతిపూలు సాగు చేసే రైతులు ఎక్కడా కనిపించని ప్రాంతాల్లో కాకుండా నిత్యం ప్రజలు రాకపోకలు సాగించే ప్రధాన రహదారుల సమీపంలో సాగు చేస్తున్నారు. దీంతో ఆ రహదారుల్లో ప్రయాణించే వాహనదారులను బంతిపూల తోటలు ఆకర్షిస్తున్నాయి.. సాయంత్రం వేళల్లో



అయితే బంతిపూలు వికసించి పూలప్రియులను అబ్బుర పరుస్తు న్నాయి. బాట సారులు వాహనాలను నిలుపుకొని పూల తోటల్లో సెల్ఫీలు తీసుకుంటున్నారు. పూల తోటలు ఆహ్లాద కర వాతావరణాన్ని కనబరుస్తున్నాయి. నారాయణపేట జిల్లాలోనే ప్రధానంగా బంతిపూల సాగు మక్తల్ నియోజక వర్గం నర్వ మండలంలోని పాతర్చెడ్, రాజుపల్లి, జంగంరెడ్డి పల్లి,పెద్ద కడ్మూర్ గ్రామాల్లో దాదాపు 6 ఎకరాల్లో రైతులు బంతిపూల సాగుకు శ్రీకారం చుట్టారు.





బంతిపూల సాగు మేలు..



బంతిపూలసాగు మంచి లాభాలు తెచ్చిపె డుతోంది. అర ఎకరం పొలంలో బంతిపూల సాగు చేశా. అర ఎకరాకు రూ.80వేల పెట్టుబడి పెట్టా. మూ డు నెలల్లో పంట చేతి కొచ్చింది. పండుగల సీజన్ కావడంతో స్థానిక మార్కెట్‌లో కేజీ పూలు రూ.50 నుంచి రూ.100 వరకు విక్రయించా. అర ఎకరాకు పెట్టుబడి ఖర్చులు పోను రూ. 80 వేల నుం చి లక్ష ఆదాయం వచ్చింది. పూల సాగు పంటలే రైతులకు మేలు. వారంరోజులకోసారి బంతిపూలను కూలీలతో కోయించి హైదరాబాద్, రాయిచూరుతో పాటు తదితర ప్రాంతాల్లోని మార్కెట్లకు తరలిస్తున్నాం. మార్కెట్‌లో కూడా పూలకు మంచి గిరాకీ ఉంది.

- కురువ నరసింహా స్వామి, రైతు, పెద్ద కదుమూర్, నర్వ మండలం.

రోడ్డుపైనే మురుగు..!

- ఇబ్బందుల్లో పాదచారులు
- పట్టించుకునేవారు కరువు
- దోమలు అధికమై రోగాలు ప్రబలే అవకాశం..?



నవ తెలంగాణ - ఊట్కూర్

ఒక్కపక్క గ్రామాలు అభివృద్ధి చెందుతున్న.. మరో పక్క గ్రామాల్లో సమస్యలు తిష్ట వేశాయి. మండలంలోని అమీన్పూర్ గ్రామంలోని నర్సప్ప ఆలయం ముందు మురికి కాల్వ నిర్మాణం లేకపోవడంతో మురుగు నీరంతా రోడ్డుపైనే పారుతోంది. దీంతో నడవలేని పరిస్థితి ఏర్పడిందని ఆ ప్రాంత వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏళ్ల తరబడి మురుగు పారుతున్న కాల్వ నిర్మాణం చేపట్టకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొంది. రోడ్డుపై మురుగు పారుతున్న పట్టించుకునే నాథుడే కరువయ్యారని ఆ ప్రాంత ప్రజలు వాపోతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, మండల అధికారుల దృష్టికి ఎన్నోసార్లు తీసుకువెళ్లిన ఫలితం లేకపోయింది. అప్పుడప్పుడు గ్రామానికి అధికారులు వచ్చినప్పుడు మురుగు కాల్వ లేకపోవడంతో మురికి నీరంతా రోడ్డుపై పారుతుందని వెంటనే కాలువ నిర్మాణం చేయాలని ఊరికి వచ్చిన వారు వింటున్నారు.. తప్పా సమస్య మాత్రం పరిష్కారం కావడంలేదని స్థానికులు పేర్కొంటున్నారు. స్థానిక ప్రజా ప్రతినిధి ఇంటి నుంచి కొద్ది దూరంలో ఈ సమస్య నెలకొంది. ఈ సమస్యను చూస్తున్నారు..తప్పా ఇప్పటివరకు సమస్యను పరిష్కరించడంలో అలసత్వం వహి స్తున్నారనే ఆరోపణలు లేకపోలేదు. మండ లంలోని పలు గ్రామాల్లో సైతం ఇదే పరిస్థితి. సంబంధిత అధికారులు సమస్యలపై శ్రద్ధ కనబర్చడంలేదని ఆ ప్రాంత ప్రజలు వెల్లడించారు. ఇప్ప టికైనా సంబంధిత అధికారులు అమీన్‌పూర్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో పర్యటించి గ్రామాల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

దుర్వాసన వెదజల్లుతోంది..

మురుగు కాల్వ లేకపోవడంతో ఇండ్లల్లోంచి వచ్చే మురుగు రోడ్డుపైకి చేరుకుంటుండటంతో బురదమయంగా మారి దుర్గంధం వెదజల్లుతోంది. దీంతో దోమలు ఎక్కువై పలు రోగాల బారిన పడే అవకాశాలు లేకపోలేదు. స్థానిక ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకువచ్చిన పట్టించుకునే నాధుడు కరువయ్యారని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. మురుగు కారణంగా ఇంటి ముందు నిలబడలేని పరిస్థితి ఏర్పడింది. ఇంట్లో కూర్చుని తినాలన్న దుర్వాసన వెదజల్లుతుంది.



ఎవరూ పట్టించుకోవడంలేదు..



ఏళ్ల తరబడి మురుగు తమ ఇంటి ముందు పారుతున్న ఎవరూ.. పట్టించు కోవడంలేదు. దోమలు అధికమ య్యాయి. దీంతో పలు రోగాల బారిన పడే అవకాశం ఉంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్క రించాలి.

- కురువ హనుమంతు, అమీన్పూర్.

బీఆర్ఎస్‌లో చేరిక ..



నారాయణపేట టౌన్ : నారాయణపేట మండలంలోని పలు గ్రామాలలోని బీజేపీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం బీఆర్ఎస్‌లో చేరారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోటకొండ, అమ్మిరెడ్డిపల్లి, ఎక్లాస్పూర్ గ్రామాలకు చెందిన బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే ఎస్ఆర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధిని చూసి వేరే పార్టీ నాయకులు , కార్యకర్తలు బీ ఆర్ ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. అలాగే మండలంలోని కోటకొండ గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ నర్సిరెడ్డి బీఆర్ఎస్‌లో చేరారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ సాగర్, ప్రతాపరెడ్డి, ఎంపీపీ అమ్మకోల శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, బోయ లక్ష్మణ్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఈస్టర్



ఊట్కూర్ : మండలంలోని కొల్లూరులో ఏసుక్రీస్తు పునరుత్తను డై లేచిన దినం ఈస్టర్ పండుగను క్రైస్తవులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో పాస్టర్ డేవిడ్, సర్పంచ్ సరోజ, సమృద్ధి సంఘం పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

మక్తల్ : ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే తెలంగాణ ఓపెన్ స్కూల్ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలను ఉద్దేశిస్తూ ఆదివారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఓపెన్ స్కూల్ కేంద్ర కో ఆర్డినేటర్ అనిల్‌గౌడ్ విద్యార్థులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన సూచనలు, సలహాలు, పరీక్షలకు ఎలా ప్రేపరషన్ కావాలి, ప్రశ్నలు, తదితర అంశాలపై క్లుప్తంగా వివరించారు. చదువు పట్ల ఆసక్తి ఉండి, చదువుకోలేని, చదువును మధ్యలో ఆపేసిన వారికి తెలంగాణ ఓపెన్ స్కూల్ ద్వారా పదో తరగతి, ఇంటర్మీడియట్ చదువుకొని రెగ్యులర్ విద్యార్థులతో పాటు పై చదువులకు ఉద్యోగ అర్హత పరీక్షలకు అన్నింటికి క్వాలిఫై కావడానికి ఇది ఓ మంచి అవకాశం అని అన్నారు.



విస్తరణ దిశగా .. డబ్ల్యూటీఐటీసీ అడుగులు

మక్తల్ : తెలుగు రాష్ట్రాలకు చెందిన ఐటీ సంస్థల విస్తరణ అవకాశాల కోసం ప్రపంచ తెలుగు సమాచార సాంకేతిక మండలి (డబ్ల్యూటీఐటీసీ)తలపెట్టిన యూఏఈ పర్యటన ఆదివారం ముగిసింది. ఈ పర్యటనలో తెలుగు రాష్ట్రాలకు ఉపయోగపడే ఎన్నో చర్చలు, ఒప్పందాలు జరిగాయి. షార్జా రాజకుమార్తె ఆహ్వానం మేరకు.. ఆమె ఇచ్చిన రమదాన్ మజిలిస్ విందులో డబ్ల్యూటీఐటీసీ బృం దం పాల్గొని అనేక విషయాలపై చర్చలు జరిపినట్లు సందీప్ కుమార్ మక్తల్ తెలిపారు. తెలుగు కంపెనీల బాగసామ్యం, విస్తరణకు డబ్ల్యూటీఐటీసీకు స్థలం కేటాయి స్తున్నట్లు షార్జా ఎఫ్డీఐ ప్రకటించిందని సోమవారం ఒమన్ లో డబ్ల్యూటీఐటీసీ బృందం పర్యటించనుంది. షార్జా రాజకు టుంబీకులు ఎఫ్‌డీఐ సీఈవో మహమ్మద్ జుమ్మా అల్ ముసారక్ ను కలుసుకొని కీలక చర్చలు జరిపారని తెలిపారు. షార్జాలలో తమ సంస్థ పూర్తిగా వ్యాపార అవకాశాలను పెంపొంది ంచుకునేందుకు సిద్ధంగా ఉందని, అందుకు దుబాయ్, షార్జా, అబూ దాబి చక్కని వేదిక అవుతుందని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఐటి రంగంలో తెలుగు నిపుణులు కలిసి ఏర్పాటు చేసుకున్న సంస్థ డబ్ల్యూటీఐటీసీ అని, తమ ఆలోచన విధానాలను రాజకుటుంబీకులతో పంచుకున్నారు. దీనిపై స్పందించిన రాజకుటుంబీకులు.. ఎఫ్‌డీఐ ఆఫీసులో డబ్ల్యూటీఐటీసీ సంస్థకు స్థలమిచ్చేందుకు అంగీకరించినట్లు తెలిపారు. ఇందుకు ఆయన ధన్యవాదాలు తెలిపారు. షికా బో డోర్ బింట్



సుల్తాన్ అల్ ఖాసిమి ఏర్పాటు చేసిన రమాదాన్ మజీలీస్ కార్యక్ర మంలో పాల్గొన్నట్లు సందీప్ కుమార్ తెలిపారు. అనంతరం... ఒమన్ దేశం లోనూ విస్తరణ పర్యటనకు సోమవారం సందీప్ కుమార్ బయలుదేరనున్నట్లు తెలిపారు. యూఏఈ పర్యటనలో సభ్యులు నాగభూషణరావు గుప్తా మద్దుల, అఖిలేష్ కుమార్ కాండ్రె, క్లౌడ్ సంస్థ సీఈవో శశిధర శర్మ చైతన్య శర్మ ,యాడాటి, మణి, కిషోర్ , తదితర సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.